
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 100 | ఆదివారం 19 జూలై 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# మోదీ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**సోనమ్ వాంగ్ చుక్‌తో కేంద్రం చర్చలు జరపాలి**

**కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలి**

**గుంటూరు జిల్లాలో మహిళ వివస్త్ర ఘటన దారుణం**



**సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ**

(అంకుశం, అమరావతి, జూలై 19): ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో దాదాపు 82 పరీక్షలకు సంబంధించిన పేపర్ లీక్ ఘటనలు చోటుచేసుకోవడంతో దేశ విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యంగా మారిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. నీట్ పరీక్షతోసహా అనేక పరీక్షలు రద్దు కావడం, ఇటీవల మహారాష్ట్రలో లక్షలాది మంది అభ్యర్థులు రాయాల్సిన పరీక్ష కూడా రద్దు కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. విజయవాడ దాసరి భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కొన్ని వారాలుగా కొనసాగుతున్న నిరసనలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. విద్యా సంస్కరణల కోసం పోరాడుతున్న పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ అనేక రోజులుగా నిరాహార దీక్ష చేపట్టినా, ఆయనతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయకుండా, దీక్షను భగ్నం చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆక్షేపించారు. సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్ట్‌చేసి ఆసుపత్రికి తరలించిన తర్వాత కూడా ఆయన తన దీక్షను కొనసాగించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోందన్నారు. ఇప్పటికైనా సోనమ్ వాంగ్‌చుక్‌తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐతో పాటు ఇతర విద్యార్థి సంఘాల నాయకులు నిరసన దీక్షల్లో పాల్గొంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను వరుసగా ప్రైవేటీకరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

# సింధు.. మరిన్ని విజయాలు సాధించాలి

**-- సీఎం చంద్రబాబు క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం**

**(అంకుశం, అమరావతి, జూలై):**



తెలుగు షట్లర్ పి.వి. సింధు జపాన్ ఓపెన్--2026 విజయం పట్ల సీఎం చంద్రబాబు, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఎక్స్ వేదికగా అభినందనలు తెలియజేశారు. జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా సింధు చరిత్ర సృష్టించారు. పీవీ సింధు రాష్ట్రానికి , దేశానికి మరోసారి గర్వకారణంగా నిలబడటం అభినందనీయం. సింధు విజయం రాష్ట్ర యువతకు స్ఫూర్తిదాయకం. క్రమశిక్షణ, పట్టుదలతో ప్రపంచ వేదికలపై దేశ జెండాను రెపరెపలాడిస్తున్న సింధుకు అభినందనలు. ఒలింపిక్ పతకాలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్ తర్వాత మరో చారిత్రాత్మక ఘనత సాధించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ టైటిళ్లు సాధించాలని మంత్రి ఆకాంక్ష. ఇటువంటి మరిన్నీ విజయాలు దేశానికి, పి.వి. సింధు అందించాలి అని వారు పేర్కొన్నారు.

# గాంధీభవన్‌కు రావొద్దు



**నేతలకు సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు!**

**ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు**

**ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన**

**గాంధీభవన్‌కు రావొద్దన్న సీఎం**

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక**

**ఉత్తమ 100 బీఎల్ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్య దర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు.

# పార్లమెంటులో యుద్ధం మొదలు..

**-- వర్షాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం**

**-- పార్లమెంటు ముందుకు పలు కీలక బిల్లులు**



**(అంకుశం, అమరావతి, జూలై 19):**

పార్లమెంటు సమావేశాల సందర్భంగా ంంంంంన్యూఢిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. వర్షాలు పడుతున్నా, పార్లమెంటు లోపల 'వర్షం' కురవబోతోంది. సోమవారం నుంచి ఆగస్టు 13 వరకు మాన్సూన్ సెషన్ నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ అఫైర్స్ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వం బలమైన సంఖ్యాబలంతో అనేక కీలక బిల్లులను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా ప్రధాని, సీఎంల పదవులకు సంబంధించిన 130వ సవరణ బిల్లు, మహిళల రిజర్వేషన్‌తో కూడిన డీలిమిటేషన్ బిల్లు, వందే మాతరం బిల్లు వంటివి హీట్ ఉంటాయి. ఇవి పాస్ అయితే దేశ రాజకీయాల్లో చారిత్రక మలుపు ఏర్పడవచ్చు. అయితే విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. నీట్ స్కామ్, రామ మందిర దానాలు, సైనికుల మరణాలు వంటి అంశాలతో ప్రభుత్వాన్ని ఎదుర్కొనాలని యోచిస్తున్నాయి. టీఎంసీ రెబల్స్, శివసేన విభజన వంటి అంశాలు కూడా సమావేశాలను ఆసక్తికరం చేస్తాయి. ఆదివారం నిర్వహించిన అన్ని పార్టీల సమావేశంలోనే ట్రైలర్ కనిపించింది. ఇక నుంచి పూర్తి స్క్రీన్ యాక్షన్! దేశం కళ్లు పార్లమెంటు వైపు తిప్పింది. ఏం జరుగుతుందో చూడాలి.

# ఉత్తమ చిత్రం "కుర్రోళ్లు'

**-- నిహారిక నిర్మించిన సినిమా ఉత్తమ చిత్రంగా ఎంపిక**

**-- 72వ జాతీయ చలన చిత్ర పురస్కార విజేతలకు మంత్రి దుర్గేష్ అభినందనలు**

**(అంకుశం, అమరావతి, జూలై):**




72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలలో టాలీవుడ్ ఏకంగా 9 జాతీయ అవార్డులను కైవసం చేసుకుని దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 'భారతీయ చలనచిత్ర రంగంలో తెలుగు సినిమా మరోసారి తన జైత్రయాత్రను చాటిచెప్పడం ఆనందంగా ఉంది. నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వేదికపై 9 పురస్కారాలతో టాలీవుడ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించడం ప్రతి ఒక్క తెలుగువారికీ గర్వకారణం. ముఖ్యంగా నిహారిక కొణిదెల సమర్పణలో, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరియు శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై యువ ప్రతిభతో తెరకెక్కిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడం అభినందనీయం. పల్లెటూరి నేపథ్యంలో స్నేహం,కుటుంబ బంధాలు, సామాజిక విలువలు, భావోద్వేగాలను వెండితెరపై ఆవిష్కరించి జాతీయ అవార్డును అందుకోవడం ఈ చిత్ర బందం సాధించిన ఘన విజయం' అని కొనియాడారు. తెలుగు సినిమా కేవలం కమర్షియల్ హంగులకే పరిమితం కాకుండా.. కథ, కథనం, నటన, సాంకేతిక నైపుణ్యం, కాస్ట్యూమ్ డిజైనింగ్, మేకప్, అద్భుతమైన నిర్మాణ విలువలు.. ఇలా 24 క్రాఫ్ట్లల్లోనూ తన తిరుగులేని ప్రతిభను చాటుకుందని మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. వెండితెరపై తెలుగు వారి సజనాత్మకతకు, కష్టానికి దక్కిన గౌరవం ఈ జాతీయ పురస్కారాలని ఆయన పేర్కొన్నారు. భారతీయ చలనచిత్ర యవనికపై మన సినిమా కీర్తి పతాకాన్ని ఎగురవేసి, తెలుగు చిత్ర పరిశ్రమ గర్వపడేలా చేసిన నటులు, దర్శకులు, నిర్మాతలు మరియు సాంకేతిక నిపుణులతో కూడిన చిత్ర బందాలన్నింటికీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఈ ప్రకటన ద్వారా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలుగు సినిమా మరిన్ని అంతర్జాతీయ శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఖ

# ఏఈఈ పోస్టుల దరఖాస్తుకు ఆఖరు గడువు రేపే

**ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి**

**(అంకుశం, అమరావతి, జూలై):**



విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు సోమవారం రాత్రి 11:59 గంటలకు ముగియనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి ఇంకా దరఖాస్తు చేయని అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా, గడువు ముగిసేలోపు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారిక నోటిఫికేషన్‌లో పరిశీలించి, అవసరమైన పత్రాలను జతచేసి నిర్ణీత గడువులోపు దరఖాస్తు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు.

# రాయలసీమకు మరింత సేవ చేసే అదృష్టం, శక్తి ఇవ్వాలని ఆ దేవుళ్లను ప్రార్థిస్తున్నా.

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**అంకుశం న్యూస్ కర్నూల్ జులై 19** నా రాయలసీమకు మరింత సేవ చేసే అదృష్టం, ఎక్కువ శక్తి ఇవ్వాలని ఆ దేవుళ్లను ప్రార్థిస్తున్నానని రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం కర్నూలు టి.జి.వి. కళాక్షేత్రంలో రచయిత పత్తి ఓబులయ్య రచించిన "సీమ రైతు కన్నీటి వేత" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమనేత, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రచయిత పత్తి. ఓబులయ్య రచించిన సీమ రైతు కన్నీటి వేత పుస్తకం ఆవిష్కరణ చేయడం, అది నాపేరుకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, రాయలసీమకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రైతుల కష్టాలు, సీమ ప్రాంత ప్రజల సమస్యలు సమాజానికి తెలియజేసే ఇటువంటి రచనలు మరింత అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, సీమ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందన్నారు. పత్తి. ఓబుళపతి రచయితగా, కవిగా, పౌరాణిక కళాకారుడుగా, సాహిత్యంలో ఎంతో అనుభవం ఉందని, రాబోవు రాయలసీమ తరానికి, యువతకు మేలు చేసేవి, చైతన్య కలిగించే మరిన్ని పుస్తకాలు, పాటలు అవసరం అని బైరెడ్డి అన్నారు. కర్నూలు టి. జి. వి కళాక్షేత్రం ద్వారా భవిష్యత్ కళాకారులు తయారు కావాలని, ఇప్పటికే ఎన్నో అవార్డులు వచ్చాయని, మరిన్ని రావాలని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీ, రాయలసీమ ఉద్యమ నాయకులు టి. జి. వెంకటేష్ సమక్షంలో రచయిత పత్తి. ఓబుళపతి రచించిన సీమ రైతు కన్నీటి వేత పుస్తకం తనకు అంకితం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. రాయలసీమ యువత కోసం తాను కొత్త ప్రాజెక్టు నెలకొల్పి అన్ని రంగాల్లో రాయలసీమ ఉద్యమం బలోపేతం చేసి రాయలసీమకు నీళ్లు, నిధులు, నియమకాలు, సమాన వాటా సాధించేలా మా కొత్త ప్రాజెక్టు లక్ష్యమని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, రచయితలు, కవులను, రాయలసీమ ఉద్యమకారులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి అభినందించారు.

### జిల్లాలో ఎస్ఐఆర్ కింద అన్ 20,38,523 (మొత్తం 100 శాతం)

# ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజ్డ్ చేసాం

**: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్అనంతపురం, జులై 19 :** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో ఎస్ఐఆర్ కింద అన్ కలెక్టబుల్ తో కలుపుకుని 20,38,523 (మొత్తం 100 శాతం) ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటైజ్డ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

– ఎస్ఐఆర్ – 2026 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20,38,523 ఎన్యుమరేషన్ ఫారాలను అనగా పూర్తిగా 100 శాతం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జూన్ 15వ తేదీ నుంచి బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 2,226 మంది బిఎల్ఓలు ఉండగా, అందులో అందరు బిఎల్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 20,38,523 ఓటర్లు ఉన్నారని, అందులో ఇప్పటివరకు పూర్తిగా 100 శాతం అనగా 20,38,523 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. అందులో శనివారం సాయంత్రం 6 గంటల వరకు 18,23,293 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని (89.44 శాతం) డిజిటైజ్డ్ చేయగా, అన్ కలెక్టబుల్ కు సంబంధించి 2,15,230 (10.56 శాతం) ఎన్యుమరేషన్ ఫారాలు ఉండగా, మొత్తం అన్ కలెక్టబుల్ (మరణాలు, డబుల్స్, అడ్రస్ లు దొరకనివి, తదితర) వాటితో కలుపుకుని ఇప్పటివరకు జిల్లాలో 20,38,523 (మొత్తం 100 శాతం) ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటైజ్డ్ చేయడం జరిగిందని తెలిపారు.

– ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా 15.06.2026 నుండి 24.07.2026 వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు జరుగుతుంది మరియు అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్ఏలు, రాజకీయ పార్టీలు సహకారాన్ని అందించాలన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో రైతులకు ఇబ్బంది గా ఉన్న కాలువలోచెత్త తొలగిస్తున్న అధికారులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 19:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో అకస్మాత్తుగా కురిసినవర్షానికి నల్లకాలువ పొగిపొర్లడంతో పక్కనే ఉన్న బాడవా డ్రైనేజీ లో పూరుకుపోయిన చెత్త చెదారం వల్ల నీరు ముందుకు వెళ్ళక పోవడంతో ఆప్రాంతంలో ఉన్న పొలాల్లోకి నీరు చేరి నాట్లు మునిగి పోవడంతో రైతుల ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం తో వెంటనే ఆయన ఇరిగేషన్ ాజు శ్రీనివాసరావుతో మాట్లాడి అధికారులను వెంటనే సమస్య ఉన్న ప్రాంతానికి పంపమని ఆదేశించడంతో నిన్న ఇరిగేషన్ ఐజు ఆనంద్ కుమార్,ాజు నాగేశ్వర రావు,డ్రైన్స్ ఐజు హేమలత,ాజు కీర్తన,టిడిపి నాయకులు తూర్పు డెల్టా వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, వెంకటరెడ్డి(వెంకన్నబాబు), తమలంపూడి సత్తిరెడ్డి అనపర్తి పంట పొలాలు నీటమునిగిన ప్రాంతానికి వచ్చి రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి రైతులను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కారదిశగా, సమస్యలను సరిదిద్ది నాట్లు వేసిన పొలాలను రక్షించేందుకు అధికారులు వెంటనే చెత్త తొలగింపు పనులు ప్రారంభించారు.

## ధర్మవరంలో మూడు రోజుల మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన



**అంకుశం న్యూస్ ధర్మవరం;; జూలై 19** ఆరోగ్య శాఖామంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ జులై నెలలో 20, 21,22 వ తేదీలలో (మూడు రోజులు) పర్యటిస్తారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 20వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవంలో పాల్గొనుట, అనంతరం సాయంత్రం ఐదు గంటలకు ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తదుపరి 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్డీఏ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య బిజెపి నాయకులతో సమావేశం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సమీక్షను నిర్వహిస్తారని తెలిపారు. తదుపరి మధ్యాహ్నం 3 గంటలకు కరాటీలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్థానం సంపాదించిన ధర్మారం కరాటే క్రీడలకు అభినందన సభ, జూలై 22వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని బిఎస్సార్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న చిల్డ్రన్ ఐ స్కానింగ్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొనుట, తదితర కార్యక్రమాలలో మంత్రి హాజరవుతారని తెలిపారు. ఈ మూడు రోజుల పర్యటనలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రజాసేవ, పార్టీ బలోపేతం, క్రీడలను ప్రోత్సహం, ఆరోగ్య సేవలో విస్తరణకు సంబంధించినటువంటి కార్యక్రమాలలో, ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వారు తెలిపారు. కావున మంత్రి పర్యటనను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పుట్టపర్తిలో పదో తరగతి ప్రతిభావంతులకు "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్

**హాజరుకానున్న జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూలై 19:** మార్చి 2026 ాజ పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి సన్మాన కార్యక్రమం షైనింగ్ స్టార్స్ ఈనెల 20న సోమవారం ఉదయం 10 గంటల నుండి పుట్టపర్తి లోని మహి శ్రీనివాస గార్డెన్స్ గోరంట్ల రోడ్డు నందు ఘనంగా నిర్వహించబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి మండలం నుండి ఆరుగురు చొప్పున (ాజ–2, దీజ–2, ాజ–1, ా–1) మరియు జిల్లా వ్యాప్తంగా ముగ్గురు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల ఎంపిక.విజేతలకు మెడల్, ప్రశంసా పత్రం, మరియు రూ. 20,000/– నగదు బహుమతి (చెక్ రూపంలో) అందజేయబడుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉదయం 08:00 గంటలకల్లా నిర్దేశిత డ్రెస్ కోడ్‌తో వేదిక వద్దకు చేరుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి (ఐజూ) ఒక ప్రకటనలో కోరారు.

## "కనెక్ట్ యూత్" అవగాహన కార్యక్రమంలోఎస్ఐ రవిచంద్ర



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 19:** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని ప్రొజెక్టర్ ద్వారా బిక్కవోలు పోలీసులు ప్రజలకు వివరించారు. బిక్కవోలు మండలం రంగాపురం శ్రీ రామాలయం ప్రాంగణంలో ఎస్ఐ రవిచంద్ర కుమార్ "కనెక్ట్ యూత్"అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో యువత మారకద్రవ్యాలకు దూరంగా ఉండి, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించి సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.

## జగన్ 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించిన సమన్వయకర్త ఈరలక్కప్ప



**అంకుశం న్యూస్ మడకశిర జూలై 19** ఈరోజు మడకశిర వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జగన్ 2.0 సూపర్ యాప్ ను ఆవిష్కరించిన సమన్వయకర్త మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరణలో భాగంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నష్టపోయిన వైసీపీ కార్యకర్తలను ఆదుకోవడానికి నాయకులను రక్షించడానికి యాప్ ఉపయోగపడుతుందని మరియు కార్యకర్తలు నాయకులు అందరూ డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా సమన్వయకర్త ఈరలక్కప్ప సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీ రాములు, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర మున్సిపల్ కార్యదర్శి అన్సర్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్,జిల్లా పంచాయితీ కార్యదర్శి చిరంజీవి, జిల్లా యువజన విభాగ కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాలూకా యువజన విభాగా అధ్యక్షులు శేషాద్రి, తాలూకా ఆర్టిఐ అధ్యక్షులు సుధాకర్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు ఎస్.బాబు, పట్టణ వికలాంగుల అధ్యక్షుడు జాబీఉల్లా,పట్టణ మున్సిపల్ అధ్యక్షుడు హరి, మాజీ కౌన్సిలర్ సిద్ధప్ప, పట్టణ మైనార్టీ నాయకులు నవీద్, పట్టణ నాయకులు రాణా ప్రతాపరెడ్డి, పంచాయతీ అధ్యక్షులు కిషోర్ బాబు, సందర్భంగా పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి, అరె సముద్రం ఈశ్వర్, చత్రం పంచాయతీ ప్రసన్న కదిరి నరసింహ, గౌడనహల్లి అంజి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని హాజరవ్వడం జరిగింది.

## మున్సిపల్ ఉన్నత పాఠశాలకు టేబుల్స్ అందజేసిన ధర్మవరం లయన్స్ క్లబ్....



**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 19** పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు వారి పాఠశాల ఆవశ్యకతను బట్టి మూడు ఇనుప టేబుల్స్ నూతన లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గవ్వల రాధాకృష్ణ, ఒంటి కొండా కొత్త శ్రీరాములు, కోశాధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హెడ్మాస్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయ బృందం కూడా లైన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు, మాజీ కార్యదర్శి నాగేంద్ర, మాజీ అధ్యక్షులు వేణుగోపాలాచార్యులు గూడూరు మోహన్ దాస్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో మృతి చెందిన హెచ్‌డిపిపి కళాకారుల కుటుంబాలకు టీటీడీ అండ

అంత్యక్రియలకు రూ.25 వేల తక్షణ సాయం.. రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా.. పిల్లలకు డిగ్రీ వరకు ఉచిత విద్య



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 19** హిందూ ధర్మ ప్రచార పరిషత్ (హెచ్‌డిపిపి), టీటీడీ ఆధ్వర్యంలో సత్రవాడలోని టీటీడీ ఆలయంలో ఆదివారం ఉదయం నిర్వహించాల్సిన హరికథ కార్యక్రమంలో భక్తి సేవలు అందించేందుకు వెళ్తున్న ప్రైవేట్ కళాకారులు కె. చక్రవర్తి (వయోలిన్), కె. నాగరాజుచెట్టి (తబలా) వడమాలపేట--పూడి క్రాస్ సమీపంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు అక్కడికక్కడే మృతి చెందారు. విధుల్లో భాగంగా ఈ విషాదం చోటుచేసుకోవడంతో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బి.ఆర్. నాయుడు, కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర, సంయుక్త కార్యనిర్వహణాధికారి డా. ఎ. శరత్ మానవతా దృక్పథంతో వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు, మరణించిన ప్రతి కళాకారుడి కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం హెచ్‌డిపిపి నిధి నుంచి రూ.25 వేల చొప్పున తక్షణ ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబసభ్యులకు హెచ్‌డిపిపి కార్యదర్శి డా. మేడసాని మోహన్ అందజేశారు. అదేవిధంగా,దివంగత కె. చక్రవర్తి, శ్రీ కె. నాగరాజుచెట్టి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం మంజూరు చేశారు.మరణించిన కళాకారులకు పిల్లలు ఉన్నట్లయితే, వారికి టీటీడీ విద్యాసంస్థల్లో డిగ్రీ స్థాయి వరకు పూర్తిగా ఉచిత విద్య కల్పించాలని కూడా నిర్ణయించారు. విధుల్లో భాగంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇరువురికి టిటిడి పాలకమండలి మానవతా దృక్పథంతో సాయం అందించింది.

# పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎంపీలకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం





**పార్లమెంట్ చర్చల్లో 'నేషన్ ఫస్ట్' భావన వినిపించాలి**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 19:** రాష్ట్ర ప్రయోజనాల సాధనకు ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలి పార్లమెంటు వర్షా కాల సమావేశాల నేపథ్యంలో జనసేన ఎంపీలకు పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం పార్లమెంట్ చర్చల్లో జాతీయ దృక్పథంతో రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా, నేషన్ ఫస్ట్ అనే భావన స్పష్టంగా ప్రతిఫలించాలని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన అంశాలను బలంగా వినిపించాలని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో జనసేన పార్టీ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో చర్చకు రానున్న బిల్లులు, వాటిపై పార్టీ వైఖరి, అనుసరించాల్సిన వ్యూహాలపై పవన్ కళ్యాణ్ సమగ్రంగా చర్చించారు. సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పార్లమెంటు వేదికగా రాష్ట్రానికి ప్రయోజనం కలిగించే ప్రతి అంశంపై జనసేన పార్టీ తరపున గళం వినిపించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రాజెక్టులకు మరిన్ని నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నాలు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న రైల్వే ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం, నిధుల కేటాయింపు, కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, రైల్వే ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ అభివృద్ధి వంటి అంశాలపై ఎంపీలతో చర్చించారు. రాష్ట్రానికి గరిష్ట ప్రయోజనాలు చేకూరేలా ప్రతి అంశంపై సమగ్ర అవగాహనతో మాట్లాడాలని ఎంపీలకు పవన్ కళ్యాణ్ సూచించారు.

ఈ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్న నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటి కీలక బిల్లులపై పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ప్రతి అంశంలోనూ ప్రజల ఆకాంక్షలు, జాతీయ ప్రయోజనాలు, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాత్మక చర్చలు జరపాలని సూచించారు.

దేశ ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షల సాధనే జనసేన పార్టీ లక్ష్యమని, అదే దిశగా పార్లమెంటు సమావేశాల్లో పార్టీ ఎంపీలు చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో పార్టీ లోక్ సభ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, వల్లభనేని బాలశౌరి, రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేష్ పాల్గొన్నారు.

## ముత్యాలంపల్లి ఆలయ ప్రాంగణంలో పేకాట జూదంపై పోలీసుల దాడి

**18 మంది అరెస్ట్.. రూ,1,06,030 లక్షల నగదు 16 సెల్ ఫోన్లు స్వాధీనం**



**అంకుశం న్యూస్, రామగిరి,జూలై:1 9** రాప్తాడు నియోజకవర్గం లోనిరామగిరి మండలంలోని ముత్యాలపల్లి ఆలయ ప్రాంగణంలో పేకాట జూదం జరుగుతుందని రామగిరి పోలీసులకు రాబడిన సమాచారం మేరకు సి.ఐ మహమ్మద్ అలీ పర్యవేక్షణలో , ఎస్సై ప్రదీప్ తమ పోలీస్ సిబ్బందితో ముత్యాలంపల్లి గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో జూదం నిర్వహిస్తున్న వారిపై ఆకస్మికంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో 18 మంది జూదరులను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి రూ 1,06,030 నగదు, 16 మొబైల్ ఫోన్లు,స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112కు తెలియజేసి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ఇన్చార్జి మనోజ్



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 19:** అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి అనపర్తి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా రావులమ్మ నగర్‌లోని క్యాంప్ ఆఫీస్‌లో జ్యోతుల నెహ్రూను కలిసిన మనోజ్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నెహ్రూ యువనాయకత్వం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని మనోజ్ రెడ్డి కష్టపడి పని చేసి అనపర్తిలో టిడిపిని మరింత బలోపేతం చేస్తారని నమ్మకం ఉందని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తానని అనపర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండా సీనియర్ నాయకులసలహాలతో మార్గదర్శకత్వంలో పార్టీని బలోపేతం చేస్తాని తెలిపారు.

# జగనన్న 2.0 సూపర్ యాప్ ఆవిష్కరణతో విప్లవానికి నాంది- ఎమ్మెల్సీ తోట

**యాప్ లో ప్రజల కోసం డిజిటల్ బుక్**

**సోషల్ మీడియాను మరింత బలోపేతం చేయండి**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ జులై 19:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాఅభిప్రాయాలకు, సమస్యల పరిష్కారానికి, ప్రజల గొంతుకగా సరికొత్తగా జగన్ 2.0 సూపర్ యాప్‌ను ఆవిష్కరించి విప్లవానికి నాంది పలికిందని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్, మండపేట వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగన్ 2.0 సూపర్ యాప్ ను ఆదివారం మండపేట నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో జగనన్న 2.0 సూపర్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు . పార్టీ ఆధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ముఖ్య నేతలతో నేరుగా అనుసంధానం చేసేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి నాయకత్వం వరకు అందరూ ఒకే డిజిటల్ వేదికపైకి వచ్చేలా ఈ యాప్‌ను అత్యంత అధునాతన సాంకేతికతతో రూపొందించారని తెలిపారు. ప్రధానంగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాజకీయ వేధింపులపై నేరుగా పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేసేందుకు ఇందులో డిజిటల్ డైరీ సదుపాయాన్ని కల్పించారని వెల్లడించారు. పార్టీ అధికారిక ప్రకటనలు, ప్రెస్ మీట్లు, పర్యటనలు, లైవ్ అప్‌డేట్స్ అన్నీ ఈ యాప్ ద్వారా ప్రతి ఒక్కరికీ తక్షణమే అందుబాటులోకి వస్తాయని వివరించారు. వైసీపీ అఫీషియల్ ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్ అకౌంట్స్ కూటమి నేతలు రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ చేస్తున్నారని పేర్కొన్నారు. లక్షలాది సబ్ స్క్రైబర్లను కోల్పోవాల్సి వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో పార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, వైఎస్సార్సీపీ డిజిటల్ సైనికులుగా మారేందుకు ఈ యాప్ ఒక అద్భుతమైన ఆయుధమని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరూ గూగుల్ ప్లే స్టోర్ నుండి జగన్ 2.0 యాప్‌ను వెంటనే డౌన్‌లోడ్ చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని తోట పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాధనాల శివ భగవాన్,వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ పిల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పోతంశెట్టి ప్రసాద్, మందపల్లి రవి, ఎర్రగుంట మణికంఠ అయ్యప్ప, మండపేట మండల వైసిపి కన్వీనర్ అడబాల బాబ్జి, రాయవరం మండల వైసిపి బూత్ కన్వీనర్ పోతంశెట్టి సత్తిబాబు రెడ్డి, జిల్లా వైసిపి సోషల్ మీడియా కార్యదర్శి కోళ్ళ శ్రీను, రాష్ట్ర వైసిపి పెన్షనర్స్ విభాగం కార్యదర్శి టపా పుల్లేశ్వరరావు, జిల్లా వైసిపి కార్యదర్శి టేకుమూడి శ్రీను, యెర్రంశెట్టి నాగేశ్వర రావు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధర్, మాజీ దేవస్థానం చైర్మన్ సూరంపూడి సత్య ప్రసాద్, రాష్ట్ర వైసిపి టి యూ సి కార్యదర్శి శెట్టి నాగేశ్వర రావు, జొన్నపల్లి సత్తిబాబు, పెంకే వెంకటరావు, లంక రామారావు, మామిడిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ

**ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థులకు భరోసా గా ప్రభుత్వం**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జులై 19:** ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే పేద విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారి ఉజ్వల భవిష్యత్తుకు పూర్తి 'భరోసా' కల్పిస్తుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం ద్వారపూడిలోని ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లో చదువుకొనుచున్న 52 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున మంజూరైన దుప్పటి, టవల్, 2 జతలు బట్టలు, స్వెటర్, స్టీల్ కంచం, గ్లాసు, బౌల్ లను ఆయన విధ్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగానికి, విద్యార్థుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. వస్తువుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే హాస్టల్ ప్రాంగణాన్ని, వంట గదిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్, సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చేకూరి రమేష్ రాజు, టిడిపి నాయకులు గోణం పుల్లయ్య,జన సేన అధ్యక్షులు చింతా దొరబాబు, గజ్జి రమణ, యరగతపు గేణేష్, సత్తిశెట్టి సాయి, హాస్టల్ వార్డెన్ బండారు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలోవిద్యార్థులకు కిట్లను అందజేసిన దగ్గుపాటి ప్రసాద్

## ఈ ఏడాది మరో లక్ష మందికి అదనంగా తల్లికి వందనం





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 19** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గ పరిధిలోని అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎస్సీ,బిసి హాస్టల్ విదార్థిని, కిట్లను పంపిణీ చేశారు అనంతరం విద్యార్థులతో మమేకమవుతూ గడిపారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సామాగ్రిని ఆయనఅందజేశారు. ఇందులో స్కూల్ యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ షూ, ట్రంకు పెట్టెలు, భోజనం ప్లేట్లు వంటివి ఉన్నాయి. ముందుగా వసతి గృహానికి వచ్చిన ఎమ్మెల్యే దగ్గుపాటికి విద్యార్థులు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వసతి గృహాన్ని మొత్తం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మమేకమవుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితోనే భోజనం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన కిట్లను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్న ఉద్దేశంతో సర్వేపల్లి రాధాకృష్ణ వంటి మహనీయుల ఫోటోలుతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ధనాన్ని దుబారా చేస్తూ కిట్లు కొనుగోలు చేశారని విమర్శలు చేశారు. వీటిని 10 శాతానికి పైగా తగ్గించిన ఘనత మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో సైతం మధ్యాహ్నం భోజనాన్ని ప్రవేశపెట్టారన్నారు. గతంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో దొడ్డు బియ్యం ఉంటే ఇప్పుడు సన్న బియ్యంతో భోజనం అందజేస్తున్నారన్నారు. అంతేకాకుండా గత ఏడాది 63 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద పదివేల కోట్ల రూపాయలు అందజేస్తే.. ఈ ఏడాది 64 లక్షల మందికి పదివేల కోట్లకు పైగా తల్లికి వందనం నిధులు ఈనెల 22వ తేదీన విడుదల చేయనున్నారని చెప్పారు. విద్యాశాఖలో ఆయన తెచ్చిన మార్పులు దేశంలోని ఆదర్శంగా నిలుస్తున్నాయని దగ్గుపాటి అన్నారు.. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ భవన్ సాయిబాబా దేవాలయ అధ్యక్షుడు వైకుంఠం జయచంద్ర చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ లు పొట్లూరి కేశవ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, టిడిపి నాయకులు సింగవరం రవి, వెంకట సుబ్బన్న, హాస్టల్ వార్డెన్ నాగర్జున, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం మండల కేంద్రంలో కేంపేగౌడ విగ్రహానికి స్థల పరిశీలన




**అంకుశం న్యూస్ మడకశిర జూలై. 19.** అమరాపురం మండల కేంద్రంలో నాడప్రభు కేంపేగౌడ విగ్రహం ఏర్పాటు కోసం ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాడప్రభు కేంపేగౌడ సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకునేలా అమరాపురం మండల కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమని తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా పూర్తి చేసి, త్వరలోనే ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కురుబ సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కాపు సామాజిక వర్గానికి ముద్రగడ పద్మనాభం సేవలు ఆదర్శప్రాయం

## కాపు సామాజిక వర్గ ప్రముఖుల నివాళి





**అంకుశం ప్రతినిధివిజయవాడ, జూలై 19:** కాపు సామాజిక వర్గ హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన మహానేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సేవలు చిరస్మరణీయమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ కొనియాడారు. ముద్రగడ పద్మనాభం ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తుగా విజయవాడ నగర నడిబొడ్డున ముద్రగడ పద్మనాభం విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆదివారం విజయవాడ గాంధీనగర్ లోని శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో సీనియర్ రాజకీయ నాయకులు, కాపు సామాజిక వర్గ ప్రముఖులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాపు సామాజిక వర్గ ప్రముఖులు, ముద్రగడ పద్మనాభం అభిమానులు, వంగవీటి మోహనరంగా అభిమానులు, వివిధ కాపు సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పలువురు నాయకులు ఆయన రాజకీయ, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా, సామినేని ఉదయభాను, ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కాపు సమాజ హక్కులు, రిజర్వేషన్లు, పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు, సామాజిక న్యాయం కోసం ముద్రగడ పద్మనాభం నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. వ్యక్తిగత లాభనష్టాలను పక్కనబెట్టి, కాపు సమాజ అభ్యున్నతినే లక్ష్యంగా చేసుకుని చివరి శ్వాస వరకు ఉద్యమించిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి, సమాజంపై ఆయనకు ఉన్న నిబద్ధత ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ముద్రగడ చూపిన మార్గంలో కాపు సమాజం ఐక్యంగా ముందుకు సాగి, సమాజ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే త్వరలో విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన కాపు నాయకులు, వివిధ కాపు సంఘాల ప్రతినిధులతో భారీ స్థాయి సమావేశాన్ని నిర్వహించి, సమాజ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ముద్రగడ పద్మనాభం సేవలను శాశ్వతంగా గుర్తుంచుకునేలా విజయవాడ నగర నడిబొడ్డున ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనికి కాపు సమాజం మొత్తం సహకరించాలని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ముద్రగడ పద్మనాభం కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, కాపు సమాజ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఉద్యమ నాయకుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారానే ముద్రగడకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని, సమాజ ప్రయోజనాల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

# హంద్రీనీవా కాలువ లైనింగ్ పనుల్లో భారీ అవినీతి









వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి వల్లనే హంద్రీనీవా నీళ్లు
హంద్రీనీవా కాలువ పరిశీలన --
భారీ ఎత్తున తరలివచ్చినవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు.....
రైతులు ప్రజలు

**అంకుశం న్యూస్,అనంతపురం, జూలై: 19 :** హంద్రీనీవా ప్రాజెక్టు పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరుబాట పట్టింది. గ్రేటర్ రాయలసీమ సాగునీటి హక్కుల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్న పార్టీ నిర్ణయం మేరకు ఆదివారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం చోళసముద్రం సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువను వైసీపీ నేతలు పరిశీలించారు. రెండు కిలోమీ టర్ల మేర రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరా మిరెడ్డి, నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ నార్పల సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీ రంగయ్య, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ తదితరులు పాదయాత్రగా వెళ్లి కాలువ లైనింగ్ పనులు పరిశీలించారు.

**అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్**

వైఎస్ రాజశేఖరరెడ్డి కృషి వల్లే హంద్రీనీవా ప్రాజెక్టు సాధ్యమైంది. రాయలసీమ లోని కరువు ప్రాంతాలకు కృష్ణా జలాలు తరలించాలన్న ఉద్దేశంతో వైఎస్సార్ హంద్రీనీవా పనులు శరవేగంగా చేపట్టారు.
హంద్రీనీవా ప్రాజెక్టును 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించిన దుర్మార్గుడు చంద్రబాబు
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచేందుకు చర్యలు తీసుకున్నారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టెండర్లు రద్దు చేసి మళ్లీ 3850 క్యూసెక్కులకే హంద్రీనీవాను పరిమితం చేశారు. ఇది దుర్మార్గం.
రెండేళ్లలో మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారు. నిజంగా పనులు సక్రమంగా జరిగుంటే అనంతపురం జిల్లాకు 80 టీఎంసీల నీరు వచ్చేది. ఆ మేరకు నీళ్లు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక హంద్రీనీవాను 11500 క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరిస్తాం.
కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ
ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ద్రోహి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారీ సీమకు అన్యాయమే జరుగుతోంది వైఎస్సార్ పోతిరెడ్డిపాడును 88 వేల క్యూసెక్కుల స్థాయికి పెంచితే చంద్రబాబు అడ్డుపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 80 శాతం పూర్తి చేశారు. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు వచ్చాయి. గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తుంది. రానున్న రోజుల్లో రాయలసీమ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమిస్తాం.

# అనంతలోజులై 20న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..
జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్అనంతపురం, జులై 19 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈనెల 20వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారుమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే



బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**జులై 20వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

జులై 20వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

## పుట్టపర్తిలో 20 న రేవెన్యు భవన్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు
జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



అంకుశం న్యూస్ పుట్టపర్తిజూలై 19: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది.ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత వేదికకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ నెల 20న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.
అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. రేవెన్యు భవన్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన ఎంపీ, ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ



**అంకుశం న్యూస్, మడకశిర,జూలై:19:** మడకశిర నియోజకవర్గం, అమరాపురం మండలం,అగ్రహారం గ్రామం నందు నూతన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి,మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్, కదిరి,జూలై :19** :కదిరి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ,నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఎన్యుమరేషన్ ఫామ్ లు బిఎల్ఓ లకు అందజేయకపోతే.. పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని.. ఎమ్మెల్యే సునీత ఆదేశించారు...



**అంకుశం న్యూస్, రాప్తాడు, జులై : 19** ఎన్యుమరేషన్ ఫామ్ లు బిఎల్ఓలకు అందజేసేలా చూడండి పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం కొత్త ఓటర్లను కూడా నమోదు చేసుకునేలా చూడాలని సూచన ఎస్ఐఆర్ కు మరో 5రోజులు మాత్రమే గడువు ఉందని.. ఇంకా ఎన్యుమరేషన్ ఫామ్ లు బిఎల్ఓ లకు అందజేయకపోతే.. పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎస్ఐఆర్ పై సమీక్ష చేశారు. పార్టీ శ్రేణులతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫామ్ లు ఎవరెవరు అందజేయలేదన్నది బిఎల్ఏలు ఇంటింటా వెళ్లి మరోసారి పరిశీలించాలన్నారు. మ్యాపింగ్ కాని ఓట్లు, చనిపోయిన ఓట్లు, డబల్ ఓట్లు, డూప్లికేట్ మరియు షిఫ్టింగ్ ఓట్ల వివరాలు పోలింగ్ బూత్ ల వారిగా బిఎల్ఏ లకు అందజేశామన్నారు. వాటిని పరిశీలించి ఇంకా మిగిలి ఉన్న వారితో ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇప్పించేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా 17 సంవత్సరాలు పూర్తి చేసుకొని.. 18సంవత్సరాల వయసు ఉన్న వారిని కొత్త ఓటర్లుగా చేర్చే బాధ్యత తీసుకోవాలన్నారు. బిఎల్ఏ లు ఈ 5రోజులపాటు అప్రమత్తంగా ఉంటూ మరోసారి డోర్ టు డోర్ వెళ్లాలని సూచించారు. క్లస్టర్, యూనిట్, మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు దీనిని పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.....